

# ఎవరున్నా లేకున్నా

ముకుంద రామారావు

# ఎవరున్నా లేకున్నా

ముకుంద రామారావు

*nishita publications*

----------------------------*---------------------------

***Yevarunna Lekunna***

*Collection of Poems by*

***MUKUNDA RAMARAO***

*First Edition*

***November,2004***

*Cover*

***Ramana Jeevi***

*Book designed at*

***Artline-040-27615457***

*Printing*

***Vipla computer services***

*For copies*

***Nishita Publications***

*1-7-23/1, Street No-8, Habsiguda*

*Hyderabad-7*

*Email:mukundaramarao@hotmail.com*

***Navodaya Book House***

***Praja sakti book house***

***Vishalandra publishing house***

***Telugu book house***

***Disa publishing kendram***



*అమ్మ ఎరుకలమ్మ, నాన్న యల్లయ్యనాయుడు*

*స్మృతికి ...*

**కవితలు-**

ప్రస్థావన ........ 9
కృతజ్ఞతలు ........ 11
ప్రతి ఉదయం ........ 15
రాయని పద్యం ........ 17
ఐనా… ........ 19
ప్రవహించే నీరు ........ 20
నిద్రనావ ........ 23
ముసలి మొహం ........ 24
ఎవరున్నా లేకున్నా ........ 25
పరాయి ........ 27
ఔను ........ 28
ఎండానీడ ........ 30
ఎప్పుడూ… ........ 32
ఒకానొక రాత్రి న్యూయార్క్ లో.. ........ 33
ఆమె చేతివేళ్లు ........ 37
లేనిది ఉన్నట్టు ........ 38
వెన్నంటి ........ 40
మరొకడు ........ 41
ఇస్మాయిల్ ........ 43
వర్షం వెంటాడినట్టు ........ 44

అన్నిచోట్లా అందరూ ... 47

వాళ్లు లేని ఇళ్లు ... 49

పూచే పూలు పూస్తూనే ఉంటాయి ... 52

నేను పిల్లలు ... 55

విత్తనాలు ... 56

రాత్రీ పగలూ లేని ... 58

ఇప్పటికే ... 60

దారి బత్తెం ... 62

సాయంత్రం ... 64

చెరిగిపోని … ... 65

రాకపోకలు ... 66

ఆకులు ఎగిరిపోతున్నాయి ... 67

# ప్రస్తావన

ముకుందరామారావుగారు సాహిత్యాభిమానులకు కొత్త వారేంకాదు. ఇంతకుముందు వారు రెండు కవితాసంకలనాలు వెలువరించారు. వాటిల్లో మొదటిది ' వలసపోయిన మందహాసం' కాగా, రెండవది ' మరో మజిలీకి ముందూ, ' ఎవరున్నా లేకున్నా' అనే ఈ కవితా సంపుటి మూడవది. మొదటి రెండు కవిగా వారికి మంచి పేరు తెచ్చి పెట్టాయి. ఈ మూడవది వారికి ఇంకా మంచి పేరు తెచ్చి పెడుతుందని అనుకుంటున్నాను. ఎందుకంటే, వారి పూర్వపు సంకలనాల్లో కనిపించిన విశిష్టకవితాలక్షణాలు, ఈ సంకలనంలో ఇంకా స్పష్టంగా, బలంగా రూపుదిద్దుకున్నాయి కాబట్టి.

ముకుందరామారావుగారి వ్యక్తిత్వం నుండి వారి కవిత్వాన్ని విడదీసి చూడలేము. వారు ఎంత మితభాషులో వారి కవితల్లోని మాటలపొదుపు తెలియజేస్తుంది. వారు ఎంత సున్నితమనస్కులో, వారు ఎన్నుకున్న వస్తువు సూచిస్తుంది.

నిజజీవితంలో తారసపడ్డ అనేక సంఘటనలను వారు తమ కవితలకు ముడిసరుకుగా వాడుకున్నారు. ఒకపక్క మనుషులు ఒకరినుండి ఒకరు విడిపోయి దూరమవటం, ఆత్మీయులు కనుమరుగవటం, వీటి ఫలితంగా హృదయం

గాయపడటం బాధపడటం ఇంకోపక్క తెంచుకోలేనిబంధనాలు, చిగురించే ఆశలు ఇవన్నీ వారికవితల్లో చోటుచేసుకున్నాయి.

ఇలాంటి కవిత్వం చెప్పటానికి మనిషి తాత్వికుడై వుండాలి. చుట్టూరావున్న మనుషుల్ని ప్రేమించగలిగిన వాడై ఉండాలి.ముకుందరామారావుగారు ఆకోవకు చెందినవారు. ఇందులోని కవితలే అందుకు సాక్షాలు.

వారి కవితావైశిష్టం పట్టిచూపే చరణాలు మచ్చుకు కొన్ని చూడండి.

1. చీకటిని వెలుగుతో తూడుచుకుంటూ నిద్రలేవటమే ఉదయం
2. కాల్చేఎండల్లో ఒళ్ళంతా గొడుగైన చెట్లు
3. ఎండలకెండి వానకుతడిసి నిలదొక్కుకున్న మొక్కలు ఎక్కడైనా వికసిస్తూనే వుంటాయి
4. నన్ను నేనుగా తెలుసుకునే నీమీద పద్యం ఒకటి

ఈ సంకలనం లోని ప్రతి కవిత సావధానంగా చదివి ఆనందించ తగ్గదే.

హైదరాబాదు

దీవి సుబ్బారావు

20-7-2004

# కృతజ్ఞతలు

*కవిత్వ దారులేవో కొద్దిగా తెలిసినా, ఆఫీసుకీ ఇంటికీ పరిమితమైన దారి మాత్రం తెలిసిన వాడిని. కవిత్వ దారుల్లో విహరించేవారిని దూరంనుంచి చూసి ఆనందించి ఆశ్చర్యపోయే నేను, ఆ ముఖద్వారాన్నైనా చేరుకోవటం సాహసంగానే భావించాను చాన్నాళ్లు.*

*మిత్రుల ప్రోద్బలం, ఆ దారిలో చేరకుండా ఉండలేకపోవటం మూలంగానే ‘వలసపోయిన మందహాసం’, ‘మరో మజిలీకిముందు’, ఇప్పుడు ‘ఎవరున్నా లేకున్నా’ సంకలనాలు.*

*ఈ నా ప్రయాణంలో*

*తారసపడ్డ కవులు కవిత్వాలనుండి నేర్చుకున్నదీ ఉంది, నేర్చుకోవల్సిందీ ఉంది.*

*నన్ను నేను కోల్పోయిన క్షణాల్లో పోగొట్టుకున్నదీ ఉంది, పొందినదీ ఉంది.*

*ఇన్ని ప్రయాణాల్లో కూడా భద్రంగా నేను దాచుకోగల్గినవే బహుశా ఇందులో కవితలు.*

*‘ఎవరికైనా*

*ఎప్పుడైనా*

మనసు పొరల్లోంచి మాటిమాటికీ తొంగి చూసేది కవిత్వం

మనకు తెలియకుండానే మనలోమనం మాట్లాడుకునేది కవిత్వం

బయటపడే వరకూ లోలోపల జరిగే రహస్యప్రక్రియ కవిత్వం

దూరాన ఎక్కడో శూన్యంలోంచి వినబడుతున్న ఆర్తనాదం కవిత్వం

నాలుగక్షరాలు రాసి నలుగురితో పంచుకోవాలనే తహతహ కవిత్వం

కంటిలోపడ్డ దృశ్యాన్ని మస్తిష్కంలోంచి తుడిచేయలేనిది కవిత్వం'

బెంగాళులో పుట్టి పెరగడాన్ని, తెలుగు ఎనిమిదివరకే చదువుకోవడాన్ని, నాకు తెలిసిన కొద్దిపాటి పదజాలంతో నేను రాస్తున్నది కవిత్వమవునోకాదో తెలీదు. రోజు రోజుకీ మారిపోతున్న కంప్యూటర్లతో అనుక్షణం యుద్ధం చేస్తున్న వాడిని. బహుశా దొరికే కొద్ది సమయంలోనైనా కొత్త ఊపిరిని ప్రాణవాయువుని ప్రసాదిస్తున్న నేపథ్యం నాకు కవిత్వమే!.

నాలోని ఈ మరో పార్శ్యాన్ని అతి సున్నితంగా పెరగనిస్తున్న నా శ్రీమతి సుభాషిణి, పిల్లలు రాంబాబు లావణ్య, శంకర్ చైతన్య, కళ్యాణ్ రాధిక నిషిత, నిశ్చయ్, సుప్రియలను గుర్తు చేసుకోకుండా ఉండలేను.

- కాస్తంత ఇబ్బందిపడ్డా నామీద ప్రేమతో ముందుమాటగా నాలుగు వాక్యాల్ని రాసిచ్చిన శ్రీ దీవి సుబ్బారావు గారికి.

- ఈ సంపుటిలోని కవితల్ని ఏరి కూర్చటములో సహాయ పడ్డ మిత్రులు యదుకుల భూషణ్ గారికి, విన్నకోట రవిశంకర్ గారికి, అఫ్సర్ గారికి, అన్ని విధాలా ప్రోత్సహించే శ్రీ వెల్చేరు నారాయణరావు గారికి.
- మరో మజిలీకి ముందు నా రెండవ సంకలనానికి సమీక్షలు సలహాలతో ఆహ్వానం పలికిన కవిత్వాభిమానులకు.
- అడగకుండానే నా కవితల్ని హిందీలోకి అనువదించిన శ్రీమతి శాంతసుందరి గారికి, శ్రీ విజయరాఘవరెడ్డి గారికి, శ్రీ కనకయ్య గారికి, బెంగాలీలో అనువదించిన డ్యాక్టర్ జానా గారికి, కన్నడంలో నా రెండు సంకలనాల్నీ అనువదించిన శ్రీ గుత్తి చంద్రశేఖరరెడ్డి గారికి.
- కాపీలు లేవని అందరికి అందుబాటులోకి తేవాలని వలసపోయిన మందహాసం పూర్తిప్రతిని ఈమాట వెబ్సైట్లో ప్రేమతో ఉంచిన శ్రీ రామారావు గారికి.
- ఆంధ్రభూమి, ఆంధ్రజ్యోతి, వార్త, ఆంధ్రప్రభ, రచన, పత్రిక, చైతన్య కవిత, తానా ప్రత్యేక సంచికలు, మరియు ఈమాట, దట్స్ తెలుగు, సిలికానాంధ్ర, తెలుగుపీపుల్ వెబ్సైట్లు ఇందులోని కవితల్ని ప్రచురించి ప్రోత్సహించిన సాహిత్యసంచిక సంపాదకులకు.
- బెంగుళూరులో నన్నుమితంగా అభిమానించే శ్రీ ఉమా రాజేశ్వరరావుగారికి, శ్రీ తంగిరాల సుబ్బారావుగారికి, తతిమ్మా బెంగుళూరు కవిమిత్రులకు.
- మూడేళ్లకి పైగా హైదరాబాదుకు దూరమైనా నన్ను మర్చిపోని ఎందరో పెద్దలకు, గురుతుల్యులకు, మిత్రులకు.

* *నా అభివృద్ధిని అన్నివేళలా కాంక్షించే నా సోదరులు భాస్కర్, జగదీశ్, సోదరి రత్నమ్మ, బాబాయి ధనపాల్ నాయుడు, అత్తమామలు కృష్ణవేణి, రామచంద్రరావు, బావమరుదులు ప్రసాద్, శేఖర్, శ్రీనివాస్ లకు*
* *చివరిపేజీ చిత్రాన్ని అందంగా గీసిచ్చిన మనుమరాలు నిషితకు*
* *ఈ సంకలనాన్ని అందంగా తీర్చిదిద్దిన శ్రీ రమణజీవి గారికి*
* *అన్నివేళలా అండగా నిలిచే శ్రీ శ్రీరాంగారికి.*

\- ముకుంద రామారావు

*బెంగుళూరు, 9 నవంబరు 2004*

# ప్రతి ఉదయం

తలుపు తీయనిదే

ఎవరొచ్చారో

ఎలా తెలుస్తుంది

భయం నీడ చీకటి

భ్రమా అంతే

సుఖం కల వెలుగు

ఊహా అంతే

ఎన్ని వేల క్షణాల

ఎదురు చూపులో

ఎంత ఆనందం

రాత్రి రహస్య దాడుల్లో

కనిపిస్తున్న కాంతి

ఏ దీపానిదైతేనేం

చీకటిని వెలుగుతో

తుడుచుకుంటూ

నిద్రలేవడమే

ఉదయం

# రాయని పద్యం

దూరమవుతున్నకొద్దీ

ఇళ్లు గుర్తుకొస్తున్నట్టు

రాయని పద్యమేదో

పోయినసారిదే కడసారిదైనట్టు

రాయలేక పోతున్నదేదో

నా రెండవ కూతురంటుంది

నేను మాత్రం

మీకు పద్యం కాలేకపోయానని

పుట్టినప్పుడు లేకున్న సంతోషం గాని

లేదా బాధ గాని

పెళ్లీడప్పుడు ఆందోళణగాని

లేదా పెళ్లయినాక ఆదుర్దాగాని

# ఏదీ కూడా

అవును తల్లీ

వేధించి వేధించి

రూపు దిద్దుకున్న వాటి కంటే

ఎంత బాధించినా

బయటకు రాలేకపోయిన

మంచి పద్యాలెన్నో?

నువ్వు కాదనుకున్నా సరే

నన్ను నేనుగా తెలుసుకునే

నీ మీద పద్యం కూడా ఒకటి

# ఐనా...

మాటాడుకుంటూనే ఉన్నాం

రైలు ఇద్దర్నీ వేరు చేసింది

ఐనా..

మాటాడుకోని విషయాలెన్నో

ఇద్దర్నీ కలుపుతూనే ఉన్నాయి

# ప్రవహించే నీరు

చెరువులో నీరులా ఉండక

సమస్తం వదిలి

సముద్రాలు దాటిపోవటమెందుకో

ప్రవహించే నీటికి

మార్గం ప్రాంతం ఏదీ తెలీదు

మున్ముందు ఏముందో

ఏమౌతుందో తెలీదు

నువ్వు కూడా అంతేనా తాతయ్యా

మట్టిని నమ్మేవాడికి

ఏ మట్టైనా ఒకటేనా

భాష రుచి

ఏవీ అడ్డురావా

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=166**